www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
శనివారం 29, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 158
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# సన్నబియ్యం వచ్చేశాయ్..

రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జిల్లా పరిధిలో ఉన్న మొత్తం 653 రేషన్ దుకాణాలకు సన్న బియ్యాన్ని తరలించే కార్యక్రమాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు చేపట్టారు. అవసరమైన స్టాకును ముందుగానే తీసుకొచ్చి జిల్లాలోని 9గోదాముల్లో భద్ర పరిచారు. అక్కడి నుంచి రేషన్‌షాపులకు తరలించే ప్రక్రియను కూడా ప్రారంభించారు. సుమారు 15వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఏప్రిల్ 1 నుంచే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

## వచ్చే నెల నుంచే రేషన్‌షాపుల్లో పంపిణీ

2వ పేజీ





## అభివృద్ధి తెలంగాణ కాస్త.. ఆత్మహత్యల తెలంగాణ

15 నెలల్లోనే రాష్ట్రం దివాలా
మాజీ మంత్రి కేటీఆర్

2వ పేజీ

## జాతీయ హోదా ఇవ్వలేం

### తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.



## రిజర్వేషన్ల పేరిట ప్రజలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్

2

## విష్ణుప్రియకు హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్‌ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది.



## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి
ఎమ్మెల్సీ కవిత

2వ పేజీ

## వచ్చే నెలలో థాయ్‌లాండ్, శ్రీలంకలో మోడీ పర్యటన



హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

వచ్చే నెల 3 నుంచి 6 వరకు ప్రధాని నరేంద్ర మోడీ థాయ్‌లాండ్, శ్రీలంక దేశాల్లో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. బ్యాంకాక్‌లో జరిగే 6వ బిమ్స్టెక్ సదస్సులో ఆయన పాల్గొంటారని పేర్కొంది. 2018లో నేపాల్‌లో జరిగిన సదస్సు అనం తరం బిమ్స్టెక్ నేతలు సరాసరి పాల్గొనే తొలి సదస్సు ఇదే. దీని అనంతరం శ్రీలంక పర్యట నలో ఆయన పలు ఒప్పందాల్ని చేసుకునే అవ కాశం ఉంది.

## అర్హులందరికీ కార్డులు.. సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



నల్లగొండ అక్షిత ప్రతినిధి :

అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్న బియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవ డం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు.



2వ పేజీ

## ఎస్‌ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు



## భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా

మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

వార్త 2లో

## సీఎం సభకు సర్వం సన్నద్ధం

### సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఉత్తమ్

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో మార్చి 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లు ,కార్యక్రమాల గురించి భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్నబియ్యాన్ని ప్రారంభించనున్నారు.



# అభివృద్ధి తెలంగాణ కాస్త.. ఆత్మహత్యల తెలంగాణ

## 15 నెలల్లోనే రాష్ట్రం దివాలా

## మాజీ మంత్రి కేటీఆర్

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

నాటి బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్రా సజీవ సమాధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

## అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

## ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు. సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఆ బిల్లుల ఆమోదానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.

# భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా

## మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ..
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం జోగిపేట స్థానిక శ్రీరామ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్, జోగిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు మీర్ గోరె ఆలీ, ముస్లిం మైనారిటీ సోదరులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

## చనిపోయిన వారి ఆచూకీ కోసం నిరంతరంగా శ్రమ

**నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి :**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు-, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు-, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు- వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో -ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీ-బీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో -ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు- తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు-, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరిట ప్రజలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్

**ఢిల్లీ: అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలు వచ్చినా అత్యధిక స్థానాల్లో తాము గెలుస్తామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. 37 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలకు అధ్యకుల ఎంపిక జరిగిందని అన్నారు. సగం మేర రాష్ట్రాల అధ్యక్షుల జాతీయ అధ్యక్షుడి ప్రకటన జరుగుతుందని చెప్పారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీ వేదికగా బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 37 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలకు మాత్రమే అధ్యక్షుడి ప్రకటన జరిగిందని గుర్తుచేశారు. కుంభమేళా, ఢిల్లీ ఎన్నికలు, పార్లమెంట్ సమావేశాలు నడుస్తున్నాయి.. కాబట్టే తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యం అవుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని అన్నారు. అనుభవంతో సహా అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రకటన ఉంటుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. అనుభవంతో సహా అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని అధ్యక్ష ప్రకటన ఉంటుందని చెప్పారు. ఏప్రిల్‌లోగా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడికి కొత్త, పాత అంటూ ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణ అధ్యక్ష ఎన్నికపై సంస్థాగతంగా చర్చ జరుగుతుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు, లోక్‌సభ సమావేశాలు రాష్ట్ర ప్రజలను ఆలోచింప చేస్తున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుండా విభజన రాజకీయాలకు కాంగ్రెస్ తెరదీస్తుందని విమర్శించారు. కర్ణాటకలో మతపరమైన రిజర్వేషన్‌లకు తెరలేపారని మండిపడ్డారు. అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ముస్లింలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. కుల, మత, ప్రాంతీయ, విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు.ముస్లింల ఓట్ల కోసం విభజన రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. బీసీలకు మొండిచేయి చూపుతూ వారిని 46 శాతానికి తగ్గించి ముస్లింలను 10 శాతం బీసీల్లో చేర్చారని చెప్పారు. గ్యారెంటీలు , 420 హామీల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి రిజర్వేషన్ల అంశం తెరమీదకి తెచ్చారని ధ్వజమెత్తారు. దేశానికి రోల్ మోడల్, రోడ్ మ్యాప్ అన్నారని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడమేనా కాంగ్రెస్ రోడ్ మ్యాప్, రోల్ మోడలా అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారుబీసీలు చైతన్యం అవుతున్నారని.. ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదోవ పట్టించడానికి డీలిమిటేషన్ అంశాన్ని తెరమీదికి తెచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. ప్రతి పక్షాలు డీలిమిటేషన్‌ను ఆలస్యం చేయాలని చూస్తున్నాయని చెప్పారు. తమిళనాడు సీఎం స్టాలిన్, డీలిమిటేషన్‌ను కూడబలుక్కుని కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతలు మద్దతునిస్తున్నారని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగైందని చెప్పారు. రుణమాఫీ, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలు లేవనెత్తకుండా బీఆర్ఎస్ వ్యక్తిగత ధూషణలకు దిగిందని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టి పాలన అందించే పరిస్థితికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

# సన్నబియ్యం వచ్చేశాయ్..

## వచ్చే నెల నుంచే

## రేషన్‌షాపుల్లో పంపిణీ

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జిల్లా పరిధిలో ఉన్న మొత్తం 653 రేషన్ దుకాణాలకు సన్న బియ్యాన్ని తరలించే కార్యక్రమాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు చేపట్టారు. అవసరమైన స్టాకును ముందుగానే తీసుకొచ్చి జిల్లాలోని 9గోదాముల్లో భద్ర పరిచారు. అక్కడి నుంచి రేషన్‌షాపులకు తరలించే ప్రక్రియను కూడా ప్రారంభించారు. సుమారు 15వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఏప్రిల్ 1 నుంచే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం రేషన్‌కార్డులు 6.40 లక్షలు ఉండగా, లబ్ధిదారులు 23 లక్షల మంది ఉంటారని జిల్లా చీఫ్ రేషనింగ్ అధికారి జి.ఫణీంద్ర రెడ్డి( తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చినట్లుగానే అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు 35 కేజీలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు, మిగతా కార్డుదారు (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు)లకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున కార్డులో ఎంత మంది ఉంటే వారందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంత్యోదయం అన్న యోజన కార్డుదారులు సుమారు 3వేలు, అన్నపూర్ణ కార్డుదారులు 1500 మంది ఉన్నారని, కార్డుదారులందరికీ నిర్ణీత సమయంలో బియ్యాన్ని పంపిణీ చేస్తామని తెలిపారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

## అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది

## సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘా టించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ-వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.



# ప్రతి ఉద్యోగికి విరమణ సహజం





## సామాజిక సేవ కోసం విశ్రాంత జీవనం సి,కే,ఎం కళాశాల ప్రిన్సిపల్ డా,శశిధర్ రావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా లో ప్రఖ్యాతిగాంచిన చందా కాంతయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గత 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఎంతోమంది కళాశాల విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి ఈ నెల చివరిన ఉద్యోగ విరమణ పొందబోతున్న డాక్టర్ శశిధర్ రావు దంపతులను పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు కళాశాల అధ్యాపకులు విశ్రాంత ప్రిన్సిపాల్ లు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కళాశాలలో ఎయిడెడ్ కళాశాల గా ఉన్నప్పటి నుండి గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా రూపొంది నేడు ఎంతో ఉన్నతంగా నిర్వహిస్తున్న కళాశాలలను ప్రభుత్వ కళాశాగా తీర్చిదిద్దిన ఘనత తో పాటు తనదైన శైలిలో పేద విద్యార్థులకు విద్యను అందించి కళాశాలలో పనిచేసిన గొప్ప వ్యక్తులు ఆచార్య కొత్త పల్లి జయశంకర్ ఆచార్య వరహారావు సుధాకర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి వెంకట్ రెడ్డి వంటి సామాజిక స్పృహ కలిగిన విద్యావంతులు పనిచేసిన ఈ కళాశాలలో ఎన్నో ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలిచిన సికేఎం కళాశాలకు ఎంతో కాలంగా ప్రిన్సిపాల్ గా సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న శశిధర్ రావు సేవలను వక్తలు కొనియాడారు విరమణ అనంతరం కూడా కళాశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు సామాజిక సేవా దృక్పథంతో సేవ చేసేందుకు తను కృతనిశ్చయంతో ఉన్నట్టు డాక్టర్ శశిధర్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ ధర్మారెడ్డి,అనిల్ కుమార్,కెప్టెన్ సతీష్ కుమార్,ధర్మయ్య,రంగయ్య,సునీత కృష్ణవేణి,మమత స్రవంతి, సంగీత,రజిత, ప్రకాశం, వేణుగోపాల్, వెంకన్న, రాజుకుమార్ ,డా,సునీత, నాగరాజు,జయంతి పూర్వ విద్యార్థి. సామాజిక వేత్త డా,పాలదుగుల సురేందర్,ప్రస్తుత విద్యార్థులు నికిత పాల్గొని ప్రిన్సిపల్ దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టికోణం



**వరంగల్, అక్షిత బ్యూరో**

బిజెపి వరంగల్ జిల్లా కార్యాలయం ధర్మారంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వన్ నేషన్ వన్ ఎలెక్షన్ వరంగల్ జిల్లా కన్వీనర్ బాకం హరిశంకర్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో 'ఒకే దేశం, ఒకే ఎన్నిక : బిజెపి దృష్టికోణం' – భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల పై నిర్వహించిన కార్యశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని బిజెపి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.సంపద, వ్యయ నియంత్రణ ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఆదా అవుతుందనీ శాశ్వత అభివృద్ధి ప్రభుత్వం పాలనపై దృష్టి సారించేందుకు వీలవుతుంది. తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవ్వకుండా ఉంటాయనీ ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గిస్తుంది, సిబ్బంది వినియోగం మెరుగుపడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్బివన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్లు రేసు శ్రీనివాస్, షేర్ల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, బిజెపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి



**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ మండలం పైడిపల్లి శివారు లో గత మూడు సంవత్సరాల కాలం నుండి ఎస్ ఆర్ ఎస్ పి ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారనీ సిపిఐ,ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అకినపల్లి యాదగిరి ఆధ్వర్యం లో వరంగల్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. స్థానిక అధికారులు పోలీస్ సిబ్బంది ఆరు నెలల క్రితం అక్రమంగా గుడిసెల్ని తొలగించారు హైకోర్టు స్టాలిన్ నగర్ గుడిసె వాసులకు ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కి ఆర్డర్ ఇచ్చి ఆరు నెలలు గడిచిన పేదలకి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ స్కీం లో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలని వరంగల్ ఎమ్మార్వో మహ్మద్ ఇక్బాల్ కి వినతి పత్రం స్థానిక స్టాలిన్ నగర్ నాయకులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవిరాకుల ప్రసంగి జన్ను ప్రవీణ్ చిలువేరు సుస్మిత మొగిలి సదయ్య శంకరాచారి సంపత్ ఓంకార్ కానుగంటి రాజు సమ్మయ్య కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను ఉద్దేశించి హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రమాజీ ప్రణాళిక సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెద్ది సుదర్శన్ రెడ్డి తో పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.వై ఫౌండేషన్ ద్వారా గచ్చిబౌలి గ్రామంలో రంజాన్ సందర్భంగా రేషన్ కిట్లు పంపిణీ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి గ్రామం స్ట్రీట్ రోడ్ నెం. 3 లోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఏం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా రం జాన్ పండుగ సందర్భంగా రేషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. మార్చి 30న రంజాన్ పండుగ సందర్భంగా, ఈ సహాయాన్ని రంజాన్ తోఫా"గా పేర్కొంటూ, ఎం.ఆర్.వై ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సహాయం పొందే కుటుంబాలకు ఇది ఒక అర్థవంతమైన మద్దతుగా మారుతుందని మేం ఆశిస్తున్నాము అని తెలిపారు ఈ సందర్భంగా ఏం ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో నిరుపేద ముస్లిం సోదరుల కుటుంబాలకు సహాయం చేయడం ఒక పవిత్ర కర్తవ్యం. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమం ద్వారా, మీకు-మాకు మధ్యగల బంధం మరింత బలపడుతుంది. బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తన 16 నెలల పాలనలో ఏమి చేసిందో మీరే బాగా తెలుసు. బీఆర్ఎస్ రోజుల్లో ప్రతి రంజాన్ నాడు నిరుపేద ముస్లిం కుటుంబాలకు గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుండేది. కానీ ఈ రోజు కాంగ్రెస్




ప్రభుత్వంతో ఆ రంజాన్ తోఫా బంధ్ అయిపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఎన్. రాములు, డాక్టర్. రవికుమార్, స్వామినాథ్, కొండగల్ శ్రీనివాస్, గడ్డ మహేష్, సాయి నందన్ ముదిరాజ్, బుయ్య మల్లేష్ గౌడ్, మహేష్ యాదవ్, సురేష్ యాదవ్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సంపత్ యాదవ్, యం. సాయి, అబ్దుల్ ఫరీద్, స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు మరియు ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం మన అందరి బాధ్యత. ఏం ఆర్ వై ఫౌండేషన్ ఇలాంటి సేవలను కొనసాగిస్తుంది అని ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి ఉడ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్ల విజయకేతనం, ప్రభంజనాలు.....

**క్రీడాకారులను అభినందించిన ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఉడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. డి రహమత్.....**








**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ జిల్లాలో మార్చి 22 నుండి 26 వరకు జరిగిన జాతీయస్థాయి 19 వ సీనియర్ 13 వ సబ్ – జూనియర్ ఉడ్ బాల్ ఛాంపియన్షిప్ , టోర్నమెంట్లో ఇబ్రహీంప ట్నంలోని స్థానిక నాగార్జున హై స్కూల్ పాఠశాలకు చెందిన ఎం.వినయ్ స్థానిక ఆంగ్లీస్ట్ హై స్కూల్ పాఠశాలకు చెందిన పి. విగ్నేష్ యాదవ్ అండర్ – 15 సబ్ – సబ్ జూనియర్ , బాలుర , టీం – ఈవెంట్ విభాగంలో సెమీ – ఫైనల్ లో గోవా రాష్ట్రం, తెలం గాణ రాష్ట్ర జట్టు తలపడి హోరా-హోరీగా పోరాడి చివరికి మూడవ స్థానంలో తెలంగాణ జట్టు బంగారు,రజత పతాకాన్ని సాధించింది. బంగారు, రజత పతాకా లను సాధించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ఉడ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కా ర్యదర్శి కే ఆదర్శ్ ఉమ్మడి నల్లగొండ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఉడ్ బాల్ కార్యదర్శి ఎం.డి. రహమత్ క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణి% చాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుద్యాన్ని, విద్యార్థుల యొక్క నడవడికను, క్రమశిక్షణకు దోహద పడతాయాన్ని ఆయన అన్నారు.

## స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక సాధికారత సాధ్యం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా పెగడపల్లి గ్రామంలో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో గడచిన మూడు నెలలు శిక్షణను పూర్తిచేసుకుని ఉత్తీర్ణత సాధించిన మహిళలకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ సిరి సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ లు అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు స్వయం శక్తులుగా ఎదగాలని అప్పుడే వారు అన్ని రంగాల్లో ముందుకు రాణించగలుగుతారని ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని అన్నారు మహిళలు ఇంకా చైతన్యం సాధించి ఆర్థిక సాధికారత స్వశక్తిగా ఎదిగేందుకు స్వయం ఉపాధి రంగం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు మహిళల ఆర్థిక చైతన్యానికి సాధ్యమైనంత సహకారం అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కుమారస్వామి సుదర్శన్ శిక్షకురాలు సునీత కుట్టు శిక్షణ నేర్చుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### -జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురంధర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ముస్లిం క్రైస్తవ సిక్కు బౌద్ధులు జైనులు పార్సికులు వర్గాలకు చెందిన మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత మైనారిటీ నిరుద్యోగ యువత వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 97040-03002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బాలింగ్ సత్తయ్య గౌడ్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హాఫిజ్ పెట్ 109 డివిజన్ పరిధిలో ఉన్న ప్రజయి సిటీ లో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల పర్య వెక్షనలో బాలింగ్ సత్తయ్య గౌడ్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కాలనీ వాసులు , క్రీడాకారుల తో కలిసి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ప్రజయి సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు, కేబుల్ రవి, వెంకటేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# అవుట్ సోర్సింగ్ కార్మికుల జీవితాలతో ప్రభుత్వ చెలగాటం

## సంపాదకీయం...

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలకు గతంలో వైసిపి పాలనలో పేర్లు మార్చినట్లుగానే ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అదే పనిచేస్తున్నది. ప్రభుత్వ మద్యం షాపుల స్థానంలో ప్రైవేటు షాపులకు అనుమతులు ఇచ్చింది. దాంతో 15 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. సచివాలయాల వ్యవస్థను తొలగించి అందులో పనిచేస్తున్న ఉద్యోగులను వారి మాతృసంస్థలకు అప్పగించేందుకు కసరత్తు చేస్తుంది. దీని వల్ల 15,700 మంది మిగులు తేలుతున్నారని ప్రభుత్వం ప్రకటించింది. లక్ష మందికి పైగా నమోదైన ఆప్కాస్ వ్యవస్థను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు పొరుగు సేవల సిబ్బందిని అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారం ఇటు సచివాలయ ఉద్యోగుల్లోనూ, అటు ఆప్కాస్ ఉద్యోగులలోను తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

### ప్రైవేటు ఏజెన్సీలకు సంబంధించిన అనుభవాలు

ఆప్కాస్ రాకముందు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు మధ్యవర్తి లేదా థర్డ్ పార్టీ ద్వారా నిర్వహించబడేవి. ప్రైవేట్ వ్యక్తులు/సంస్థల ఆధీనంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకాలు జరిగేవి. మున్సిపల్ రంగంలో అనుభవాలు పరిశీలిస్తే ఈ సంస్థలు ఏనాడూ సక్రమంగా జీతాలు చెల్లించిందిలేదు. కార్మికులు నెలంతా పని చేసినా ఏదో ఒక రకమైన సాకులతో జీతాలలో కోతలు పెట్టేవారు. పిఎఫ్, ఇఎస్ఐ నిధులు ఆయా ఖాతాలలో సక్రమంగా జమ చేసేవారు కాదు. చట్టబద్ధమైన సెలవులు అమలు జరిగేవి కావు. కార్మికులకు పనిముట్లు ఇచ్చేవారు కారు. ప్రమాదాలకు గురైన కార్మికులను పట్టించుకునేవారు కారు. బకాయి జీతాల కోసం వారాల తరబడి ధర్నాలు, ప్రదర్శనలు, సమ్మెలు చేయాల్సి వచ్చేది. లేబర్ అధికారులకు పిర్యాదులు చేసినా స్పందన వుండేది కాదు. కాంట్రాక్టర్లను/దళారీలను సమస్యల గురించి ప్రశ్నిస్తే సమస్యలు పరిష్కరించకపోగా కక్ష సాధింపు చర్యలకు ఒడిగట్టే వారు. వారం-పది రోజులు పని నుండి నిలిపేయడం, లేదంటే ఉద్యోగం నుండి తొలగించేవారు. ప్రైవేట్ కాంట్రాక్టర్లే కార్మికులకు వడ్డీలకు అప్పులు ఇచ్చి దోచుకుతినే వారు. కార్మికులు నిత్యం అభద్రతలో బతకాల్సి వచ్చేది.

### ఆప్కాస్‌తో కార్మికులకు జరిగిన లాభనష్టాలు



గత వైసిపి ప్రభుత్వం రాక ముందు ప్రతి మున్సిపాలిటీలో పారిశుధ్య పనికి ఒకరు, ఇంజనీరింగ్ సెక్షన్ లోని వివిధ విభాగాలకు వేర్వేరు కాంట్రాక్టర్లు వుండేవారు. ఈ కాంట్రాక్టర్ల ద్వారానే కార్మికులకు జీతాలు చెల్లించేవారు. కార్మికులకు ఎదురయ్యే సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళితే మాకు సంబంధం లేదని సమాధానం వచ్చేది. కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతకాల్సి వచ్చేది.గత వైసిపి ప్రభుత్వం మున్సిపాలిటీలలో వున్న థర్డ్ పార్టీ ఏజెన్సీలను తొలగించి వాటి స్థానంలో టౌన్ లెవల్ ఫెడరేషన్ (టి.ఎల్.ఎఫ్) లకు అధికారాలు ఇచ్చింది. మరలా టౌన్ లెవల్ ఫెడరేషన్ లను తొలగించి. 2019 ఆగస్టు ఒకటిన ఆప్కాస్‌ను ప్రారంభించింది. ఆప్కాస్ అంటే "ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీస్".గతంలో ఊరూరా ఉన్న కాంట్రాక్టర్ల వ్యవస్థను తొలగించి ప్రభుత్వమే 'ఆప్కాస్' సంస్థను ఏర్పాటుచేసి ప్రత్యేక సంస్థగా నడుపుతున్నది. దీని ద్వారా కార్మికులకు జీతాలు చెల్లిస్తున్నారు. ఆప్కాస్ నిర్వహణ నిమిత్తం జీతాల బడ్జెట్ నుండి ఒక శాతం వసూలు చేస్తున్నారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు లక్ష మందిని సభ్యులుగా చేర్చారు. అందులో 45 వేల మందికి పైగా మున్సిపల్ కార్మికులు ఉన్నారు. దీని ద్వారా ప్రతి నెలా 1 లేదా 2వ తేదీనే జీతాలు కార్మికుల అకౌంట్‌కి వస్తున్నాయి. జీతాలలో ఏ విధమైన కోతలు లేవు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ వాటా నిధులు ఆయా ఖాతాలలో జమ అవుతున్నాయి. కాంట్రాక్టర్ల బెడద లేదు. కనుక కార్మికులకు ఆప్కాస్ వల్ల కొంత భరోసా ఏర్పడింది. అయితే ఆప్కాస్‌లో వీరిని ఉద్యోగులుగా నమోదు చేయడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కట్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వకుండానే 60 ఏళ్లకు బలవంతంగా రిటైర్మెంట్ చేశారు. అనారోగ్యం పాలయిన లేదా చనిపోయిన వారి స్థానాలలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. స్వర్గం చూపిస్తారనుకుంటే నరకంలోకి తోసేస్తున్న కూటమి ప్రభుత్వం గత మార్చి ఆరవ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ రద్దు చేసి పొరుగు సేవల సిబ్బంది నియామకాలు ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని తీర్మానించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ వార్త మున్సిపల్ కార్మికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను మంత్రి డాక్టర్ పి.నారాయణతో పాటు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లనప్పుడు వారు ఖండించలేదు. సాధారణంగా ప్రతి నెల 20వ తేదీ మున్సిపల్ కార్మికుల జీతాల బిల్లులు ఆప్కాస్ సైట్ నుండి తీసుకునే సాంప్రదాయం వుంది. మార్చి నెల బిల్లులు 27వ తేదీ వచ్చినా నేటికీ తీసుకోలేదు. ఈ స్థితిలో మార్చి నెల జీతం ఎప్పుడు వస్తుంది? జీతం ఎవరిస్తారు? అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం కార్మికుల్లో గందరగోళం నెలకొంది. కార్మికుల్లో నెలకొన్న ఆందోళనను నివృత్తి చేసి వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే.

### పర్మినెంట్ చేయాల్సిందే

మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్, పారిశుధ్య పనులన్నీ ఎమర్జెన్సీ సర్వీసు కిందకే వస్తాయి. అంతేకాదు అపాయకరమైనది, ప్రమాదకరమైనది. శాశ్వత స్వభావం కలిగినది. పైగా విష వాయువులను భరిస్తూ ప్రతిరోజూ గంటల కొద్దీ పని చేయాల్సి వుంటుంది. 1971లో ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు ప్రకారం కోర్ యాక్టివిటీ (శాశ్వత స్వభావం కలిగిన పని) పని కాంట్రాక్టు (నేరుగా మున్సిపాలిటీ లేదా ప్రభుత్వం జీతాలు చెల్లించే విధానం) లేదా పర్మినెంట్ సిబ్బందితోనే చేయించాలి. మున్సిపాలిటీ పని ఈ కోవకు చెందినదే. అలా చేయించి వుంటే ఎప్పుడో పర్మినెంట్ అయ్యేవాళ్లు. అలాంటి అవకాశాన్ని 2002లో లేకుండా చేస్తూ అంతకు పూర్వం నుండి కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లోకి మార్చింది నాటి తెలుగుదేశం ప్రభుత్వమే. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కార్మికుల్ని కాంట్రాక్టు లేదా పర్మినెంటులోనో కాకుండా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించి కార్మికులకు అన్యాయం చేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో సిఐ టియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ఫలితంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం పిఆర్‌సి జీతాలు, డిఏ, ఐఆర్ చెల్లించినప్పుడు మున్సిపల్ కార్మికులకు కూడా ఇవి చెల్లిం చాలని, జీఓఆర్‌టి నెంబర్ 1615లో పేర్కొన్నారు. అలాగే 2015లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పర్మినెంట్ వారితో సమానంగా పని చేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ తదితర పేర్లతో పని చేసే వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పింది.

## సిసి రోడ్లకు తోళ్ల రాజేశ్వరి శంకుస్థాపన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో సాంక్షన్ అయిన సిసి రోడ్లను, శుక్రవారం సిద్దిపేట జిల్లా మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తోళ్ల రాజేశ్వరి, ఆకునూరు గ్రామ నాయకులతో కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టి చుట్టిన కొమ్మూరు ప్రతాప్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు గౌడ్, మాజీ సర్పంచులు కరెడ్ల కౌసల్య మాధవ రెడ్డి, వెలుగుల లావణ్య రఘువీరు, నాయకులు బోయిరాజు, మండల యూత్ అధ్యక్షుడు భూమని బాలరాజు , కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు పెద్ద మొత్తని పోశయ్య, మరియు గణపురం వెంకటేష్ , జంగిటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో మైనార్టీ లోన్ పక్కదారి

**కొమురవెల్లిఅక్షిత న్యూస్:**



మండల కేంద్రంలోని రసలాబాద్ గ్రామంలో గత ప్రభుత్వంలో నాకు మైనార్టీ కార్పొరేషన్ లోను ఎండి బహుదూర్ %ం/శీ%హైదర్ మియా నాకు గత ప్రభుత్వంలో మైనార్టీ కార్పొరేషన్ లోన్ మంజూరు అయినది. కానీ గతంలో నాకు మంజూరైన ఇట్టి లోను కొంతమంది టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అధికారులకు మాయమాటలు చెప్పి పైరవీ లతొ నాకు మంజురైన కార్పొరేషన్ లోన్ ను నా యొక్క పేరు గల మా గ్రామానికి చెందిన ఎండి బహు దుర్%ం/శీ% హుస్సేన్ రసులాబాద్ కు పైరవీలతో గత టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధి అండదండలతో అధికారులను మాయమాటలు చెప్పి నాకు వచ్చిన మైనార్టీ కార్పొరేషన్ లోను వేరే వ్యక్తికి ఇచ్చి అతను ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న అట్టి వ్యక్తికి నాకు రావాల్సిన లోను ఇప్పించడం జరిగింది. పేద మైనార్టీ కుటుంబానికి చెందిన నాకు కుటుంబ పోషణ కష్టంగా ఉండడంతో గుట్టకు పోయి రాయి కొట్టుకొని బతుకు తున్న. నాకు రావలసిన మైనార్టీ కార్పొరేషన్ లోన్ అప్పటి అధికార అండదండలతో నాకు రాకుండా చేసిన అప్పటి అధికారులపై చర్యలు తీసుకొని నా యొక్క లోన్ రికవరి చేయించి నాకు న్యాయం చేయగలరని కోరుతున్నాను.

## రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక









### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. హిందువులు సైతం రంజాన్ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి మెలిసి ఉంటారని భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. నూతన షాదీఖానా మత పెద్దల అభీష్టానం మేరకే నిర్మిస్తామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖర్జూర పండును స్వయంగా తినిపించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముస్లిం మత పెద్దలు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి పురంధర్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ఇసుక ఎత్తిస్తున్న పి ఈ టి

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల తో ఇసుక ఎత్తిపిస్తున్న పలివేల పాఠశాల పి ఈ టి అసలే ఎండాకాలం ఎండలు మండుతుంటే ఎండలోనే పాఠశాల విద్యార్థులతో ఇసుక ఎత్తిస్తున్న దుస్థితి పలివెల పాఠశాలలో చోటుచేసుకుంది పాఠశాల పిఈటిని అక్షిత ప్రతినిధి ఇదేమిటి అని ప్రశ్నించగా లాంగ్ జంప్ కోసం ఇసుక లోనే రాళ్లను ఏర్పిస్తున్నా అని వ్యంగ్యంగా సమాధానం ఇచ్చాడు కాగా విద్యార్థులతో ఎండలో పని చేయించడం ఎంతవరకు సమంజసం అని అడగగా ముఖం చాటుకున్నారు. తరగతి గదిలో పాటలు చెప్పవలసిన సమయంలో పనులు చేపిస్తూ బాలల హక్కులకు భంగం కలిగిస్తూ నా వైనం వెలుగులోకి వచ్చింది.



## రసులబాద్ గ్రామంలోని ఎంపీ పీఎస్ పాఠశాలలో డ్రెస్ కోడ్ పంపిణీ

కొమురవెల్లి అక్షిత న్యూస్:

మండల కేంద్రంలోని రసలాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ గతంలో కొమురవెల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ఆర్ ఐ గా పనిచేసిన రాయనాల సంజీవులుని మా స్కూలుకు ఏదన్నా సహాయం అందించమని అడగగా వారు వెంటనే స్పందించి. ఈరోజు వాళ్ల కూతురు రాయనాల శ్రీ సోనాక్షిపుట్టినరోజుసందర్భంగా మాగ్రామ స్కూల్ విద్యార్థులకు మరియు అంగన్వాడి విద్యార్థులకు40మంది వాలీబాల్ క్రీడాకారులకు 12 యూనిఫామ్స్ డ్రెస్ కోడ్ ఇవ్వడం జరిగింది.మరియు స్కూల్ పిల్లలకు పండ్లు కేక్ చాక్లెట్స్ కూడా ఇచ్చారు. అడిగిన వెంటనే మాకు సహకరించినందుకు వారికి వారి కుటుంబానికి మా గ్రామ తరఫున స్కూలు తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం వారి కూతురు శ్రీ సోనాక్షికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వాళ్ళ కుటుంబానికి ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ పచ్చిమట్ల స్వామి గౌడ్, స్కూల్ హెచ్‌ఎం సుప్రజ, టీచర్ రమేష్, అంగన్వాడి టీచర్ భారతి, గ్రామ పెద్దలు శ్రీనివాస్, అబ్దుల్లా, మల్లేశం, రమేష్ బాబు, భానుచందర్, విష్ణు, రాజు, అనిల్, నరేష్, నాగరాజు, సంతోష్, స్వామి, చింటూ, స్వామి, యువకులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# రోడ్డు పిచ్‌లతో షమీ, కమిన్స్ కాన్ఫిడెన్స్ దెబ్బతింటుంది

## ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు

## ఉప్పల్ పిచ్‌ను రోడ్డుతో పోల్చిన వాన్

**అక్షిత ప్రతినిధి :**



ఐపీఎల్ 2025లో భాగంగా గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మన హెూం టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓడిపోయిన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌కు స్వర్గధామం లాంటి ఉప్పల్ పిచ్‌లో భీకరమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ఎస్ఆర్‌హెచ్ అంచనాలను అందుకోలేకపోయింది. తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోర్ చేసిన సన్‌రైజర్స్.. నిన్నటి మ్యాచ్‌లో కేవలం 190 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు చాలా అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్ల వీక్‌నెస్‌లను టార్గెట్ చేసుకుంటూ.. ఒక పక్కా ప్లాన్ ప్రకారం బరిలోకి దిగి బౌలింగ్ చేశారు. అది మంచి ఫలితాన్ని ఇచ్చింది. తమ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్లను భయపెడుతున్న ఎస్ఆర్‌హెచ్‌ను వాళ్ల సొంత గ్రౌండ్‌లో ఓడించడమంటే.. లక్నో అద్భుతమే చేసిందని చెప్పాలి. అయితే.. ఎస్ఆర్‌హెచ్‌ను లక్నో బౌలర్లు ఎలాగైతే కట్టడి చేశారో.. అలాగే మన బౌలర్లు లక్నోను కంట్రోల్ చేస్తారు అనుకుంటే.. పూర్తిగా తేలిపోయారు. టాప్ క్లాస్ బౌలర్లు మొహమ్మద్ షమీ, ఆడమ్ జంపా, ప్యాట్ కమిన్స్‌లు కూడా ఈ పిచ్‌పై భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఉప్పల్ పిచ్‌ను రోడ్డుతో పోల్చాడు. ఇలాంటి రోడ్డుపై బౌలింగ్ చేస్తున్నప్పుడు బౌలర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నాడు. ఒకరకంగా ఇలాంటి రోడ్డు పిచ్‌లతో షమీ, కమిన్స్ కాన్ఫిడెన్స్‌ను ఎస్ఆర్‌హెచ్ దెబ్బతీస్తుందని అన్నాడు. 190 పరుగుల టార్గెట్‌ను లక్నో కేవలం 16.1 ఓవర్లలోనే కొట్టేసిందంటే పిచ్ ఎంత దారుణంగా ఉందో, బౌలర్లకు ఎంత ప్రతికూలంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నాడు. ఈ మ్యాచ్‌లో షమీ 3 ఓవర్లలు వేసి 37, కమిన్స్ 3 ఓవర్ల వేసి 29, జంపా 4 ఓవర్లలో 46, హర్షల్ పటేల్ 2 ఓవర్లలో 28 ఇలా జట్టులోని ప్రధాన బౌలర్లంతా 12కి పైగా ఎకానమిని నమోదు చేశారు. ఇది కచ్చితంగా బౌలర్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిస్తుందని వాన్ అభిప్రాయపడ్డాడు.

# ధోని వల్ల సీఎస్‌కే ఆటగాళ్లు ఇలా ఇబ్బంది పడుతున్నారు!

## అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు

**అక్షిత ప్రతినిధి :**

ఎంఎస్ ధోనికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతని ఆట చూసేందుకు కొన్ని లక్షల మంది స్టేడియానికి వస్తుంటారు. తాజాగా ఐపీఎల్ 2025లో కూడా ధోని కోసమే స్టేడియానికి వస్తున్న వాళ్లు, టీవీల ముందు కూర్చుంటున్న వాళ్లు చాలా మందే ఉన్నారు. శుక్రవారం ఆర్సీబీతో సీఎస్‌కే చెపాక్ వేదికగా మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు సీఎస్‌కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ధోని కారణంగా సీఎస్‌కే ఆటగాళ్లు చాలా ఇబ్బందికి గురి అవుతూ ఉంటారని, ఇది చాలా కాలంగా జరుగుతుందని, ఎవరూ దీని గురించి బహిరంగంగా చెప్పరని, కానీ, లోపల మాత్రం కుమిలిపోతుంటారంటూ రాయుడు పేర్కొన్నాడు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వైరల్‌గా మారాయి. ధోని అంటే సీఎస్‌కే, సీఎస్‌కే అంటే ధోని అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ధోనిని చూసే 90 శాతం మంది సీఎస్‌కే టీమ్‌కు సపోర్ట్ చేస్తారు. అతి ఆ ప్రేమ కొన్ని సందర్భాల్లో లైన్ దాటుతుందనే ఉద్దేశంతో రాయుడు ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలె ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోని బ్యాటింగ్‌కు వచ్చాడు ఓ రెండు బంతులు ఎదుర్కొని, రన్స్ ఏమీ చేయకుండా నాటౌట్‌గా నిలిచాడు. మరో ఎండ్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని, చివర్లో ఒక సిక్స్‌తో రచిన్ రవీంద్రా మ్యాచ్‌ను ముగించాడు. ఇది ధోని అభిమానులకు కోసం తెప్పించింది. చివర్లో ధోనికి స్ట్రైక్ ఇవ్వకుండా మ్యాచ్ ఎందుకు ముగించావ్ అంటూ రచిన్ రవీంద్రాను సీఎస్‌కే అభిమానులు తిట్టడం స్టార్ట్ చేశారు. ఇలాంటి వింత అనుభవాలు గతంలో చాలా మంది సీఎస్‌కే ఆటగాళ్లకు ఎదురైనట్లు రాయుడు పేర్కొన్నాడు.

# పంత్ ను హగ్ చేసుకున్న లక్నో ఓనర్

ఐపీఎల్లో కొన్ని జట్లతోపాటు వాటి యజమానులు కూడా అభిమానుల మనసులో అలా ఉండిపోతారు. తమ జట్ల మ్యాచ్ లు జరుగుతున్న వేళ, వాటిని చూడటానికి వచ్చి, మీడియాలో ఎక్కువగా దర్శనమిస్తుంటారు. ముంబై ఇండియన్స్ ఓనర్లు నీతా, ఆకాశ్, అనంత్ అంబానీ, పంజాబ్ కింగ్స్ ప్రీతి జింటా, సన్ రైజర్స్ హైదరాబాద్ కావ్యా మారన్, కోల్కతా నైట్ రైడర్స్ షారూఖ్ ఖాన్ లతోపాటు లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాలు తరుచూ మ్యాచ్ జరిగే స్టేడియాల్లో కనిపిస్తుంటారు. అయితే, సంజీవ్ గోయెంకాది మాత్రం కాస్త డిఫరెంట్ స్టైల్. తన జట్టు చెత్త ప్రదర్శన చేస్తే ఆటగాళ్లను మందలించడంలో ముందుంటాడు. గతంలో రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ జట్టును హెూల్డ్ చేసినప్పుడు ఎంఎస్ ధోనీని కెప్టెన్సీని నుంచి తప్పించి సంచలనం రేకెత్తించాడు. అలాగే గతేడాది అయితే సంజీవ్ వ్యవహారశైలిపై విమర్శలు ఎదురయ్యాయి. సన్ రైజర్స్ చేతిలో ఘోర పరాజయం ఎదురైనప్పుడు, మైదానంలోనే అప్పటి లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ ను కడిగిపారేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. తాజాగా లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోవడంతో కెప్టెన్ రిషబ్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ లకు తను క్లాస్ తీసుకున్న సీన్ కూడా వైరలయ్యాయి. అయితే గురువారం ఎస్ఆర్ హెచ్ పై లక్నో ఘన విజయం సాధించడంతో సంజీవ్ తనలోని మరో కొణాన్ని బయటకు తీశారు. లక్నో మ్యాచ్ గెలిచే పొజిషన్లో ఉండటంతో కెమెరాలన్నీ సంజీవ్ వైపే ఫోకస్ పెట్టాయి. ఆయన కూడా తన హావభావాలను ఏమీ దాచుకోలేదు. సంతోషంగా చిల్ అవుతూ కనిపించారు. ఇక మ్యాచ్ ముగిశాక, చిరునవ్వులు చిందిస్తూ, ఆటగాళ్లను అభినందించడానికి మైదానంలోకి ఉల్లాసంగా వచ్చారు. నేరుగా పంత్ దగ్గరికి వెళ్లి అతడిని హగ్ చేసుకుని తన అప్యాయతను పంచారు. తాజాగా దీనికి సంబంధించిన క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో వైరలయ్యాయి. సంజీవ్ ను అనందంలో ముంచెత్తిన పంత్ ను అభినందిస్తూ అభిమానులు పోస్టు పెడుతున్నారు. చాలామంది వాటికి తమకు తోచిన రీతిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక గురువారం ఉప్పల్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో ఫేవరెట్ గా బరిలోకి దిగిన సన్ రైజర్స్ బొక్క బోర్లా పడింది. బ్యాటర్ల నిర్లక్ష్యపూరిత షాట్లతో వికెట్లు పారేసుకోవడంతో సీజన్ లో తొలి ఓటమి రుచి చూసింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ బ్యాటర్లు అనుకున్నంతగా రాణించలేదు. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగలను ఆరెంజ్ ఆర్మీ చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (28 బంతుల్లోనే 47, 5 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం లక్నో టార్గెట్ 16.1 ఓవర్లలో 5 వికెట్లకు 193 పరుగులు చేసి, పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (26 బంతుల్లో 70, 6 ఫోర్లు, 6 సిక్సర్లు)తో విధ్వంసం సృష్టించాడు. 18 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. తర్వాతి మ్యాచ్ ను ఈనెల 30న విశాఖపట్నంలో ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆరెంజ్ ఆర్మీ ఆడనుంది.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల..

## దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

## వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను

**వాషింగ్టన్/న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు.ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

### ప్రాణసంకటంగా ఆటోమొబైల్

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది.ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

### కుప్పకూలిన ఆటో షేర్లు

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మథర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫార్జింగ్స్ షేర్లు పతనం చెందాయి.

### సుంకాలను తగ్గిస్తాం: భారత్

కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# 1 ముకేశ్ 2 అదానీ

## దేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీ సంపద హారతి 1 ముకేశ్ 2 అదానీ

## రూ.8.6 లక్షల కోట్ల సంపదతో ఆసియా శ్రీమంతుడు

## రూ.8.4 లక్షల కోట్లతో ఆ తర్వాతి స్థానంలో గౌతమ్

## దేశ జీడీపీలో మూడోవంతు 284 మంది కుబేరుల సంపద

## హురున్ ఇండియా జాబితాలో వెల్లడి..

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీ సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గడిచిన ఏడాదికాలంలో ఆయన సంపద 13 శాతం తరిగిపోయి రూ.8.6 లక్షల కోట్లకు పరిమితమైనట్లు ప్రస్తుత సంవత్సరానికిగాను హురున్ ఇండియా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అయినప్పటికీ దేశీయ శ్రీమంతుల జాబితాలో తొలిస్థానంలో నిలిచినట్లు పేర్కొంది. కానీ, ప్రపంచవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన కుబేరుల జాబితా నుంచి వైదొలిగినప్పటికీ ఆసియా కుబేరుడిగా కొనసాగుతుండటం విశేషం.కానీ, ఇదే సమయంలో అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీ లక్ష కోట్ల రూపాయల సంపదను పోగేసుకొని ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచినట్లు నివేదిక వెల్లడించింది.

## లక్ష్య సాధనకు అవిశ్రాంత కృషి

### ఆస్తి పన్ను వసూలు ముమ్మరం



**మిర్యాలగూడ, మార్చి 28 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 520 ఆస్తుల కింద సుమారు రూ.3.62 కోట్లు బకాయిలుండగా సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, తహసీల్దార్ ఎన్.హరిబాబు ఆస్తి పన్ను చెల్లించి బోణీ చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ సుమారు 10కోట్ల రూపాయల ఆదాయం చూపితే కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నుండి 10 నుండి 15 కోట్ల రూపాయల వరకు నిధులు వచ్చే అవకాశం ఉంది. దీంతో ఇప్పటి వరకు ప్రైవేట్ ఆస్తుల ఆస్తి పన్ను వసూలు పై దృష్టి పెట్టిన అధికారులు ఇప్పటి వరకు సుమారు రూ.1.5 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగారు. ఆస్తిపన్ను ప్రభుత్వ కార్యాలయాలు కూడా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్ఎస్పి క్యాంపు కార్యాలయాలు, సిబ్బంది క్వార్టర్స్ కలుపుకుని సుమారు 3 కోట్ల రూపాయల పైనా బకాయి ఉన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని వివిధ శాఖల కార్యాలయాలు కలిపి సుమారు 60 లక్షల రూపాయలు బకాయి ఉన్నారు. ఇలా బిఎస్ఎన్ఎల్, తపాల శాఖ, రైల్వే, ఎఫ్సీఐలు ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు కూడ చెల్లిస్తే ఆర్థిక సంఘం నిధులు వెంటనే వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద లక్ష్యం సాధించేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సెలవు రోజుల్లో కూడ కష్ట పడుతున్నారు.

## నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకోని స్వయం ఉపాధి పొందాలి

### రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామెర యాదగిరి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామెర మాజీ సర్పంచ్ దామెర యాదగిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60–80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు కాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకూ ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని యువతకు ఆయన సూచించారు.

## ఈ వెస్ట్ సేకరణ కేంద్రం ను ప్రారంభించిన మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ షఫీయుల్ల అహ్మద్

**–రీసైక్లింగ్ తో భూమిని రక్షిద్దాం. భావితరాల భవిష్యత్తును కాపాడుదాం.**

**– 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బోనకల్ క్రాస్ రోడ్డు లో చార్ద్ సంస్థ హల్లాడిక్ రీసైక్లింగ్ పేరుతో ఈ వెస్ట్ సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.దీనిని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ షఫీయుల్ల అహ్మద్ 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ప్లాస్టిక్ తర్వాత పర్యావరణానికి ఎక్కువ హాని కలిగించేవి నిరుపయోగంలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సరియైన శాస్త్రీయ మైన విధానంలో రీసైక్లింగ్ చేసే వ్యవస్థ లేకపోవడంతో కుప్పగా మారి భూమి గాలి నీరు కాలుష్యం బారినపడి వనరులు (మూలకాల) కొరత ఏర్పడుతుందని తెలియజేశారు.ఇలాంటి తరుణంలో ఇంత మంచి ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు సంస్థ నిర్వాహకులను అభినందించారు.పాడైపోయిన పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పునర్వినియోగం లేదా రద్దు పరచడం జరుగుతుంది.రీసైక్లింగ్ లో భూమిని పర్యావరణాన్ని పరిరక్షించడం భావితరాలకు భవిష్యత్తును అందించడం పర్యావరణంకు హాని కలిగించే నిరుపయోగంలో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను ఇళ్లల్లో ఉంచుకోవడం వల్ల వాటి నుండి రసాయనాలు విడుదలయి వివిధ రోగాలను కలిగించే అవకాశం ఉంటుందని అన్నారు.అవి భూమిలో కలవడం వలన అలాగే గాలిలో కలిసిపోవడం వలన భూగర్భ జలాలు కలుషితమై వివిధ అనారోగ్యాలకు దారితీస్తుందని పేర్కొన్నారు .





ఇలాంటి అవంతరాలు జరగకుండా వాటిని సేకరించి శాస్త్రీయ పద్ధతిలో రద్దు పరచడం దానిని రీసైక్లింగ్ అంటారని తెలిపారు . సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి కేంద్రాలు భారతదేశంలో 24 రాష్ట్రాల్లో 66 కేంద్రాలు నడుస్తున్నాయి అని రాబోయే కాలంలో ఏర్పడే కాలుష్యం తగ్గించే కార్యక్రమం చేస్తున్నాం.కావున మాతో కలిసి మీరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చార్ద్ సంస్థ అధ్యక్షులు సామల బాబు దెబిప్రిత హల్దార్ సీనియర్ మార్కెట్టింగ్ మేనేజర్ హుళ్ళాడేక్ ( కోల్కత్తా ) చార్ద్ సంస్థ వైస్ చైర్మన్ జి. రామనాథం సెక్రెటరీ పి ప్రభాకర్ రావు మరియు వివిధ సంస్థల ప్రజలు పాల్గొన్నారు.

# ఐక్యతతో.. మహనీయుల జయంతి వేడుకలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించాలని దళిత సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన ఐక్య దళిత సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సభలను జయప్రదం చేయాలని ప్రజలకు దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలు ఘనంగా సన్మానించాలని దళిత సంఘాల నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కు వినతిపత్రం సమర్పించి కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, మచ్చ ఏడుకొండలు తలకొప్పుల సైదులు, బొప్పని నాగేష్, పుట్టల దినేష్, వజ్రగిరి అంజయ్య, మారం శ్రీనివాస్, నాగభూషణం, మదుపు శ్రీను, సంద్ర నాగరాజ్, తిరుమలగిరి అంజి, బెన్నీ, ఇమ్మానియేల్, ఈశ్వరచారి, మహేష్ గౌడ్, పూసల సత్యనారాయణ, కాశీ, కిరణ్ పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు







### - హాజరైన మత పెద్దలు
### - కుల మతాలకు అతీతంగా కార్యక్రమం ఏర్పాటు
### - రామన్నపేట డాన్ బోస్కో హైస్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలోనీ కూడా డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం శుక్రవారం సాయంత్రం ముస్లీం సోదరులకి రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు మండలంలోని ముస్లీం సోదరులు, మత పెద్దలతో పాటు కుల, మత ప్రాంతీయ, రాజకీయ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ హాజరైయ్యారు. తను ఆహ్వానాన్ని మన్నించి హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రంజాన్ మాసంలో ఈ విందు ప్రతి ఒక్కరికి ఆకలి విలువ తెలిసే విధంగా ఉంటుందని దీనికి ఎటువంటి తారతమ్యాలు, విభేదాలు లేకుండా ఆకలి తీర్చడమే ఉద్దేశంతో ఈ విందును ఏర్పాటు చేస్తారని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి విందును ప్రారంభించారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన డాన్ బాస్కో మ్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సోదరులు, వివిధ కూలలు, మతాలకు, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన ప్రముఖులు, ప్రిన్సిపాల్ జనార్ధన్, సయ్యద్ ఖదీర్, అస్మాత్ బేగం, షాహిన్, ఇడూన్, అనిల్ కుమార్, వెంకట్ కాంబ్లీ, సవీన్ కుమార్, సునీత, హీనా, సంతోషి, మౌనిక, అశ్వని, రేష్మా, విజయ లక్ష్మి, భవాని, కల్యాణి, మహాలక్ష్మి, హరిశంకర్, జోజప్ప, మత్స్యగిరి, ఉ మారాజు, ఉపేందర్, జువ్వెరియా, శోభరాణి, లింగస్వామి, నర్సయ్య, నజీర్, శ్రీరాం, సరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు సమప్రాధాన్యత కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...





### ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ....

**జనగామ/ రఘునాథ్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

పవిత్ర రంజాన్, ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపోందిస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.రంజాన్ మసాన్ని పురస్కరించుకొని... జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ రోడ్డులోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్ లో రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ప్రభుత్వ పక్షాన అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, రాష్ట్రం లోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గం లో అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే నేడు రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అర్హులైన నిరుపేద ముస్లింలకు ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి కష్టసుఖలలో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com


# నాని డైరెక్టర్‌తో విజయ్ సినిమా?



అగ్రహీరో విజయ్ దేవరకొండ వేగం పెంచారు. వరుసపెట్టి సినిమాలకు సైన్ చేస్తున్నాయన. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఆయన 'కింగ్‌డమ్' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఆ తర్వాత రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా. 'రాజావారు రాణీవారు' ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా విజయ్ చేయాల్సివుంది. అయితే.. ఈ ఇద్దరితోపాటు మరో దర్శకుడి కథను కూడా విజయ్ దేవరకొండ ఓకే చేశారని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆ డైరెక్టర్ ఎవరో కాదు.. ఇంద్రగంటి మోహనకృష్ణ. గ్రహణం, అష్టాచెమ్మా, జెంటిల్‌మ్యాన్, సమ్మోహనం.. దర్శకునిగా ఇంద్రగంటి పొటెన్షియాలిటీ చెప్పుకోడానికి ఈ నాలుగు సినిమాలు చాలు. రీసెంట్‌గా విజయ్ దేవరకొండకు ఆయన ఓ కథ వినిపించారట.





# ఎల్లలు దాటిన అభిమానం

'దేవర' చిత్రం జపాన్‌లో నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల కోసం కొద్దిరోజుల క్రితం జపాన్ వెళ్లిన చిత్ర కథానాయకుడు ఎన్టీఆర్ అక్కడ బిజీబిజీగా గడుపుతున్నారు. జపాన్‌లోని వివిధ నగరాల్లో నిర్వహిస్తున్న ప్రమోషనల్ ఈవెంట్స్‌లో ఆయన పాల్గొంటున్నారు. అభిమానులతో సెల్ఫీలు దిగుతూ, వారికి ఆటోగ్రాఫ్‌లు ఇస్తున్న ఎన్టీఆర్ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా జపాన్‌లోని ఓ అభిమాని చెప్పిన మాటలు తన హృదయాన్ని కదిలించాయని ఎన్టీఆర్ తన సోషల్‌మీడియా ఖాతాల్లో పోస్ట్ చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చూశాక తాను తెలుగు నేర్చుకుంటున్నానని ఓ అభిమాని తనతో చెప్పడం గొప్ప సంతోషాన్నిచ్చిందని ఎన్టీఆర్ పేర్కొన్నారు. 'సినిమా భిన్న సంస్కృతుల మధ్య వారధిగా నిలుస్తూ ఓ అభిమానిని తెలుగు నేర్చుకునేలా స్ఫూర్తిని కలిగించడం చాలా గొప్ప విషయం. సమకాలీన భారతీయ సినిమా విశ్వవ్యాప్తం కావడం అమితానందాన్ని కలిగిస్తున్నది' అని ఎన్టీఆర్ తన పోస్ట్‌లో వెల్లడించారు.

# మేఘాలు చెప్పిన ప్రేమకథ

మత్తువదలరా, విటకకవి చిత్రాలతో ఆకట్టుకున్న నరేష్ అగస్త్య కథానాయకుడిగా 'మేఘాలు చెప్పిన ప్రేమకథ' పేరుతో ఓ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా రూపొందుతున్నది. విపిన్ దర్శకత్వంలో ఉమాదేవి కోట నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలో సినిమాను విడుదల చేయనున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని గురువారం మేకర్స్ విడుదల చేశారు. నాయకానాయికలు నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్ అందంగా నవ్వుతూ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇది రొమాంటిక్ మ్యూజికల్ ఎంటైర్టైనర్ అని ఫస్ట్‌లుక్ పోస్టర్ చెప్పకనే చెబుతున్నది. పోస్టర్‌లోని పొగమంచు, ప్రశాంతమైన కొండప్రాంతం.. ఓ అందమైన గిటార్.. ఇవన్నీ ఇది సంగీత నేపథ్యంలో సాగే ప్రేమకథ అని చెబుతున్నాయి. సుమన్, ఆమని ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: మోహన్‌కృష్ణ, సంగీతం: జస్టిస్ ప్రభాకరన్, ఆర్ట్: తోట తరణి, నిర్మాణం: సునేత్ర ఎంటైర్టైన్మెంట్స్ ప్రై.లిమిటెడ్.



# వారిని అపార్థం చేసుకున్నా!

అమీర్‌ఖాన్ నటించిన 'దంగల్' చిత్రం అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమా చిత్రంగా రికార్డు సృష్టించింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా తాలూకు ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు అమీర్‌ఖాన్. ఈ సినిమా విషయంలో సల్మాన్‌ఖాన్, షారుఖ్‌ఖాన్‌లను అపార్థం చేసుకున్నానని తెలిపారు. 'నేను సినిమాల విషయంలో బాక్సాఫీస్ కలెక్షన్స్‌ను పరిగణనలోకి తీసుకొని, ట్రెండ్‌కు అనుగుణంగా నా మనసుకు నచ్చిన కథల్ని ఎంచుకుంటాను.



# ప్రత్యర్థుల్ని ఆటాడే పెద్ది

అగ్రహీరో రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న పానిండియా ప్రాజెక్ట్‌కు 'పెద్ది' అనే పేరు ఖరారు చేశారు. గురువారం రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. మ్యాసీ హెయిర్ ట్సైల్‌తో.. రగ్గడ్ గడ్డంతో, ముక్కుకు రింగుతో సిగార్ వెలిగిస్తూ.. ఫెరోషియస్‌గా ఓ లుక్‌లో రామ్‌చరణ్ కనిపిస్తుంటే.. ఫ్లడ్ లైట్లతో ప్రకాశిస్తున్న స్టేడియం బ్యాక్‌డ్రాప్‌లో క్రికెట్ బ్యాట్ పట్టుకుని సీరియస్‌గా చూస్తూ.. మరో లుక్‌లో రామ్‌చరణ్ దర్శనిస్తున్నారు.



# ఇంకెన్నాళ్ళు?

## విద్యా సమస్యలకుపరిష్కార మెప్పుడు?





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని, అయినా విద్యాశాఖ మంత్రిని ఇంకెప్పుడు నియమిస్తారని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ ప్రశ్నించారు. ఏండ్లు గడుస్తున్నా పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్రం ఉందని మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం అవ్వకుండా చూడటంలో సర్కార్ విఫలమైందని విమర్శలు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేదంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న మూసారంబాగ్ నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాలు భారీగా నిర్వహిస్తునట్లు తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ ఇన్చార్జి ప్రవీణ్, నాయకులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### తోపుచర్ల, చిరుమర్తిలల్లో దావత్ ఏ ఇఫ్తార్

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**



హిందూ ముస్లింల నడుమ ఐక్యతకు సోదరభావానికి మత సామరస్యానికి ప్రతీక ఇస్తారు అని మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వది నాన్నిపురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని తోపుచర్ల చిరుమర్తి గ్రామాలలో ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం వేణుగోపాల్ రెడ్డి గడ్డం పురుషోత్తంరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో మత మత సోమరాస్యాన్ని పెంపొందించే చర్యలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముస్లిం లకు అధికారికంగా దావత్ ఏ ఇఫ్తార్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రంజాన్ సందర్భంగా నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సుఖ సంతోషాలతో ఈద్-ఉల్-ఫితర్ జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ శాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ ఇతర పెద్దల సహకారంతో మండలంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోపుచర్ల చిరుమర్తి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచులు మంగా యాదగిరి మోదుగు రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ ప్రసాద్ నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి కట్టా సిద్ధార్థ రెడ్డి పుల్లెంల నరసింహ కట్టా వెంకట్ రెడ్డి మంగ ఆంజనేయులు ఉగ్రం రామకృష్ణ యాదవ్ కొండపల్లి జోజీ ముస్లిం మైనార్టీలు షేక్ ఖాసిం షేక్ మౌలాలి షేక్ సత్తార్ షేక్ సర్దార్ షేక్ ఇబ్రహీం షేక్ రహీం షేక్ మెహరాజ్ షేక్ ఖలీల్ పాషా షేక్ రషీద్ షేక్ ఉస్మాన్ షేక్ జానీమియా షేక్ జావిద్ షేక్ మహబూబ్ షేక్ నజీర్ షేక్ ముజీబ్ షేక్ యూనూస్ షేక్ రియాజ్ షేక్ రషీద్



# ప్రణాళిక బద్ధంగా నల్గొండ ప్రగతి






## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న మూడు నెలల్లో తాగునీరు ,విద్యుత్తు, తదితర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ పట్టణంలో ఎలాంటి తాగినీటి సమస్య లేదని, రానున్న పది పదిహేను రోజుల్లో పది పదిహేను రోజుల్లో వరి కోతలుపూర్తయితాయని, అప్పుడు నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న పానగల్ ఉదయ సముద్రం రిజర్వాయర్ను పూర్తిగా నింపుతామని, దానివల్ల పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య రాదని చెప్పారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ తో పాటు, కోటి రూపాయలతో 8 ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.600 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ వంటివి చేపట్టడం జరిగిందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు రానున్న 15 రోజుల్లో ఇంటింటికి కొత్తగా రెండు బుట్టలను ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నామని, ప్రజలు వారి బాధ్యతగా భావించి మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తలను వేరువేరుగా చేసి ఇవ్వాలని అన్నారు. డంపింగ్ యార్డ్, ఎస్టిపీలను నూతన సాంకేతిక టెక్నాలజీతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులందరూ మూడు నెలలు మున్సిపల్ వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ,ప్రత్యేకించి వార్డు అధికారులు సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం దృష్టికి ,తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు పారిశుధ్యం విషయంలో సహకరించడంతో పాటు, పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఎస్ డి ఎఫ్ ద్వారా 125 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, వచ్చే సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. టిఎఫ్ఐ డిసి కింద 12 కోట్లు ఐటీవలే మంజూరు చేయించడం జరిగిందని, జూన్ మొదటి వారంలోగా పట్టణంలోని అన్ని రహదారులపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేస్తామని చెప్పారు. లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మించనున్నామని,ఈ రెండు గుట్టలను కలిపేలా రోప్ వే మంజూరు చేస్తామని, వీటిని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నల్గొండ పట్టణ సమీపంలో బక్కతాయికుంట లిఫ్ట్ ఇరిగేషన్ ఈ పనులకు మూడవ తేదీ శంకుస్థాపన చేయనున్నామని,ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు వల్ల నల్గొండ పట్టణంలో గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు కూడా పూర్తయినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు మంత్రి జిల్లా అధికారులతో పై అంశాలపై సమీక్షిస్తూ పట్టణంలో చేపట్టిన తాగునీటి ట్యాంకులతో పాటు, చండూరు, హాలియా పట్టణాలలో చేపట్టిన తాగునీటి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .మే మొదటి వారంలో తాగునీటికి ఇంకా డిమాండ్ ఉండే ఆస్కారం ఉన్నందున ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, తాగునీటి పనులు అన్నింటిని ప్రత్యేకించి వాటర్ ట్యాంక్ పనులను అదనపు సిబ్బంది నియమించి పూర్తిచేయాలని అన్నారు. పానగల్ రిజర్వాయర్ను పూర్తిగా నీటితో నింపాలని, ఏకేబిఆర్ నుండి రెండు మోటార్లు నడిపిస్తూ పానుగల్ కూడా వచ్చేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నల్గొండ పట్టణంలోని తాగునీటి పరిస్థితిని ఆయన మాజీ కౌన్సిలర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య వస్తే మొత్తం వార్డులను పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవి చాలా ముఖ్యమైందని ప్రతి పౌరుడికి నీళ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వాన్నిదని తెలిపారు .ప్రాపర్టీ టాక్స్, రెవెన్యూ కలెక్షన్లపై మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్యాక్స్ వి చెల్లించాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు వేరుగా మున్సిపల్ వాహనాలకు ఇచ్చి పారిశుధ్యం విషయంలో సహకరించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, రెవెన్యూ కలెక్షన్ పై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ఐక్యతకు ప్రతీక... ఇఫ్తార్



## మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ మార్చి 28 అక్షిత ప్రతినిధి :**

ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక అరాఫత్ మస్జిద్ లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈద్గాల సమస్యలు లేకుండా చేస్తానని ఆయన అన్నారు. ఇఫ్తార్ కార్యక్రమం సోదర భావం పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం దేశం, రాష్ట్రంలో అమలు కాకుండా చూడాలని మౌలానా కోరారు. అనంతరం భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి రాజశేఖర్రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ముస్లిం పెద్దలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం.......



వార్త 8లో



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం, 29 మార్చి 2025 పేజీలు : 8

# రేషన్ షాప్‌లకు చేరిన సన్న బియ్యం



మిర్యాలగూడ, మార్చి 28 అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనుండగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏప్రిల్ ఒకటి నుండి ప్రారంభించేలా చౌక ధర దుకాణాలకు పౌరసరఫరాల అధికారులు లారీల్లో తరలిస్తున్నారు. మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలకు చెందిన 200 దుకాణాలకు 3700 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 88 దుకాణాలకు సుమారు 1400 క్వింటాళ్ల బియ్యం రవాణా చేస్తున్నట్టు పరిశీలించిన మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎండి. జావేద్ తెలిపారు. తొలుత డీలర్ల సమావేశంలో సన్న బియ్యం సక్రమంగా అందించాలని తహసీల్దార్ హరిబాబు కోరారు.





## తెలంగాణ గణిత ఫోరం డైరీ ఆవిష్కరించిన డిఈఓ

వార్త 8లో



## వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లుకు వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన ర్యాలీ

వార్త 8లో

## రంజాన్ తోఫాను అందించిన ఉల్లెంగల సేవా ట్రస్ట్



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

రంజాన్ మాసం సందర్భంగా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శుక్రవారం ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తొ ఫా ను అందించడం జరిగింది. ఈ సందర్బ ంగా ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం మాట్లాడుతూ మన కుల మ తాలు వేరైనా? సోదర భావంతో మనం అం దరం ఒకటిగానే కలిసిమెలిసి ఉండాలని కో రుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# సుధా బ్యాంక్ తిరుమలగిరి శాఖ ప్రారంభం

### తిరుమలగిరిలో సుధా బ్యాంక్ బ్రాంచి ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

తిరుమలగిరి పట్టణంలో సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ తమ ఏడవ శాఖను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ప్రారంభించారు. బ్యాంకు ప్రారంభంలో పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ , వ్యాపారవేత్త సుంకరి జనార్ధన్, పి ఎ సి యస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఆడితీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంకె పెల్లి నరసింహా రెడ్డి, ప్రముఖ ట్రేడర్ సామ రామాంజనేయులు తదితరులు పాల్గొ



న్నారు. బ్యాంకు ప్రారంభ అనంతరం శాసనసభ్యులు సామెల్ మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణంలో సుధా బ్యాంక్ శాఖ ప్రారంభించడం ఎంతో సంతోషిదాయకం అని చెప్పారు. బ్యాంకు పాలకవర్గం ప్రజలకు ఉత్తమ సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆశించారు. బ్యాంకు తగు ...మిగతా 2లో



## నార్కోటిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన నార్కోటిక్ బ్యూరో ఎస్పీ రూపేష్

వార్త 8లో

# పగడాల అకాల మరణం తీరని లోటు

## శాలిగౌరారంలో క్రైస్తవుల నిరసన ప్రదర్శన...

**శాలిగౌరారం మార్చి 28 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ డాక్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం క్రైస్తవ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురుచేసిందని మృతి పట్ల అనుమానాలు వ్యక్తపరుస్తూ సమగ్ర విచారణ జరిగించి న్యాయం చేయాలని శాలిగౌరారం లో నిరసన ప్రదర్శన చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ శాలిగౌరారం మండల పాస్టర్స్ ఫెలోషిప్




అధ్యక్షులు బోడ ఇజ్రాయిల్ ఉపాధ్యక్షులు గాజుల రమేష్,ప్రధాన కార్యదర్శి కట్టగూరి లాజర్,సహాయ కార్యదర్శి మొలుగురి అంబేద్కర్ ,గౌరవ సలహాదారులు జి ఆశీర్వాదం, టి.సీమోన్, సిహెచ్ డేవిడ్, సభ్యులు ఏసు పాదం, ఆయా గ్రామాలలో నుండి సంఘాల పెద్దలు హాజరై నిరసన వ్యక్తం చేశారు.

# రాగుల సారయ్యకు డాక్టరేట్ అవార్డు...!

## సన్మానించిన భాగవత కళాకారులు...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం లద్దునూర్ గ్రామానికి చెందిన... ఒగ్గు కళాకారుడు రాగుల సారయ్య డాక్టరేట్ అవార్డు రావడంతో... లద్నూర్ గ్రామంలో ఆనాటి సోదరులు భాగవత గురువులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఒగ్గు కళా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఇంకెన్నో అందుకోవాలని... మరింత ముందుకు రావాలని తోటి కళాకారులు అన్నారు. రాగుల సారయ్య గురువు పెనుకుల వెంకట మల్లయ్య , బీర్నారి నారాయణ, కుమ్మరి బాలయ్య, వానపల్లి దశరథ, నర్సింలు, కాసర్ల శ్రీనివాస్, రవి, వజ్జల భీష్మాచారి, కర్ణాకర్, శ్యామలీల, సొప్పరి స్వామి, ఐలయ్య, బాలయ్య పాల్గొన్నారు.

# యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం... శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో... త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో... వెలువడ్డ త్రైత శకం 47 యుగాది క్యాలెండర్ ను... బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్ ఐ ఎస్ కె హమీద్, డిప్యూటీ తహసీల్దార్ ఫన్నీ కిషోర్, కానిస్టేబుల్ రాఖేష్, నర్సిరెడ్డి, తదితరులు ఆవిష్కరించారు.సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది... అని యుగాది నుండే మొదలు అయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు.ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం... తెలుగు పండుగల విశిష్టత... తెలుగు నెలల విశిష్టత... త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి... స్వామి వారు రచించడం జరిగింది అన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో... ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసిన... ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యుడు కొన్నే ఉపేందర్, అల్వాల రాజు పాల్గొన్నారు.



# సుధా బ్యాంక్ తిరుమలగిరి శాఖ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

సెక్యూరిటీతో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రుణ వితరణ చేయాలని తద్వారా క్రమాభివృద్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్,మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, భోనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్, ఎపూరు శ్రవణ్ కుమార్, కక్కినేని చంద్రశేఖర్, మీలా సందీప్ సుజాత,బోర్డ్ నిర్వహణ సభ్యులు చైర్మన్ స్వామి,వెంకటేశ్వర్లు, చెన్నకేశవరావు, వెంపటి రమణ,గాలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, రాము గౌడ్, అబ్బాస్, నాయకులు పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మండల ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి లాలు ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల అధ్యక్షులుగా సుంకరి సుధీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు పర్శరాములు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సన్నీ, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఫోటో గ్రాఫర్ లు కిష్టు నాయక్, శ్రీరాములు, నారాయణ, శ్రీను, శంకర్ మండలంలోని ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# వరి కోతల సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

## ఆర్ డిఓ అశోక్ రెడ్డి

శాలిగౌరారం మార్చి 28 అక్షిత న్యూస్ :
ఆరబెట్టిన తరువాత ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని నల్గొండ ఆర్ డి ఓ యానాల అశోక్ రెడ్డి కోరారు. శుక్రవారం శాలిగౌరారం లోని వ్యవసాయం మార్కెట్ యార్డ్ ను ఆర్ డి ఓ అశోక్ రెడ్డి సందర్శించారు. రైతులు వరి కోతల సమయం లో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వరి పంట కోతకు వచ్చిన తరువాత కోసి కోత మిషన్ ద్వారా తాలు, చెత్త రాకుండా జాగ్రత్త పడాలని, ధాన్యాన్ని అరబెట్టి ఎండిన తరువాత మార్కెట్ కు తీసుకరావాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. యాదగిరి, సింగల్ విండో సీఈఓ నిమ్మల ఆంజనేయులు, మార్కెట్ సిబ్బంది రైతులు ఉన్నారు.



# మండల ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేదాకా

# సిపిఎం పోరాటం ఆపదు

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

పాదయాత్ర ముగింపు సందర్భంగా తాహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించిన సిపిఎం

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

రామన్నపేట అక్షిత ప్రతినిధి











రామన్నపేట మండలం ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాటం ఆపదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజులు, 24గ్రామాల్లో నిర్వహించిన సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర ముగింపు సందర్బంగా వచ్చిన ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా ప్రజలు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రామన్నపేట పాత నియోజకవర్గంగా, పాత తాలూకాగా వెలసిల్లీ ఇప్పుడు మండలంగా మాత్రమే ఉండి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నది. నూతనంగా ఏర్పాటయ్యే నియోజకవర్గాల పునఃవిభజనలో రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి. శిదిలావవస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని దశబ్ద కాలంగా ప్రభుత్వం చెబుతూ కాలమెల్లదీస్తుంది. కనీస సౌకర్యాలు లేవు వెంటనే నూతన భవనం నిర్మించి మెరుగైన వైద్యం అందించాలి. రెండు దశబ్దాలు గడుస్తున్నా పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువలు పూర్తి కావడంలేదు రైతులకు నీరందడంలేదువెంటనే పూర్తి చేయాలి. ఇప్పటికీ మండలంలో ఏ గ్రామానికీ కనీసం బస్సు సౌకర్యం లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ఇలా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నవి. వీటితో పాటు గ్రామాల్లో పేరుకుపోయిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు చొరవ చూపాలి. లేని పక్షంలో రామన్నపేట మండల ప్రజలను గ్రామాల నుండి వేలాదిమందిని సమీకరించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు.



ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి- మాజీ ఎమ్మెల్యే జూలకంటి

ఎన్నికల ముందు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో సిపిఎం పాదయాత్ర సందర్బంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతుంది. అర్హులైన పేదలకు రాజకీయాలకు అతీతాంగా సంక్షేమ పథకాలు అందించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ధర్నా లాల్ బహదూర్ కు పాదయాత్రలో వచ్చిన సమస్యల వినతి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పాదయాత్ర సారథి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, బొడిగే రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నీల ఐలయ్య, సిరిపురం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే

## సంఘ సభ్యత్వంల ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలి- సంఘ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**





ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో టి తుర్కయంజాల రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ లో శుక్రవారం రోజు 52వ మహాజనసభ ( సర్వసభ్య సమావేశం) సంఘ పి ఐ సి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య అధ్యక్షతన ప్రధాన కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు అని, రైతుబంధు పేరుతో రైతులను మోసం చేసిందని, రైతులకు రుణమాఫీ అసలు జరగలేదని, డబల్ బెడ్ రూమ్ ఏ ఒక్కరికి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అయినప్పటికీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా సంఘ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య మాట్లాడుతూ సంఘంలో నూతనముగా చేర్చుకోబడిన సభ్యుల సభ్యత్వంను ఆమోదించాలని, సంఘ 2025 -2026 ఆర్థిక సంవత్సరంనకు అంచనా బడ్జెట్ ఆమోదించడం జరిగిందని అన్నారు. సంఘ ఆవరణ తుర్కయంజాలలో బహుళ అంతస్తుల భవనం నిర్మించుట గురించి చర్చడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సభ్యులు లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, నర్సింగ్ రావు, వంగేటి లక్ష్మారెడ్డి, కొండ్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, జక్కరామ్ రెడ్డి, జిట్ట భార్గవి, సీఈవో రాందాస్, సంఘ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉంటా

## మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్..

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

గ్రామాల్లో నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఈ విషయం తెలుసుకున్న పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఓదార్చారు. చిన్న వయసులోని యువకుడు షాదుల్లా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని. వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడంతో
అప్పుల బాధతో ఆత్మహత్య పరిష్కారం కాదని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానని పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదన్నారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు మందు కల్లు తాగుడు. బెట్టింగులు అలవాటు పడి ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిపిస్తే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఉమ్మడి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తు గారికి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, ఇసాక్,మహమ్మద్ రఫీ, గ్రామ నాయకులు బాసం నర్సింహారెడ్డి, గౌరీ గారి పరుశరాములు,బంగారెడ్డి లింగారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు బి వెంకటరమణ ముందు శుక్రవారం హాజరు పరచగా అందులో ఒకరికి జైలు శిక్ష, మరో ఆరుగురికి 8000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం... ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం ఆధ్వర్యంలో మార్చి 27 సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలుప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్,నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుపడ్డారు. వారిని శుక్రవారం సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీమతి బి వెంకటరమణ న్యాయమూర్తి గారి ఎదుట హాజరు పరిచారు. వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు మిగిలిన వారికి వెయ్యి రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్యపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం మాట్లాడుతూ. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

## - తైక్వాండో విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఆత్మ రక్షణకు శారీరక దృఢత్వాన్ని పెంపొందిం చడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 23వ తేదీ ఆదివారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యునైటెడ్ నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో సాత్విక, అకిరా నందన్, విగ్నేష్, శ్రీమాన్, అభిలాష్, దేవ వర్షిని, సాయితేజ, చంద్ర దీపక్ స్వర్ణ పతకాలు, అక్షర, ఓలివ్ శ్రేష్ట, రుషిక, మనోజ్, శివప్రసాద్, లిత్విక్, మోహన్ లు రజత పతకములు, సంతోష్, సాత్విక్, ఆంజనేయులు, రాజు, యాదగిరి, చంద్రేశ్వర్, ఆదిత్య, ప్రణవ్, గణేష్ రిత్విక్ రెడ్డి, వినయ్ తేజ, వరుణ్ తేజ్, మన్విత కాంస్య పతకాలను సాధించారు. వీరిని శుక్రవారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రానికి చెందిన పిల్లి కృష్ణ కాంత్ ఈ రోజు ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించగా, వారి పార్థివ దేహానికి మండల బిఆర్ఎస్ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మృతుడి దహన సంస్కారాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి పదిహేను వేల రూపాయలు, మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు చందు సతీష్, కిషోర్, పూస కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సనత్‌నగర్‌లో మహిళ హత్య ..నిందితుడి అరెస్ట్

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**



సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. మార్చి 26న రాత్రి 10:50 గంటలకు ఎర్రగడ్డలో ఓ మహిళ రోడ్డు పక్కన నగ్న స్థితిలో మృతిచెందిన ఘటన సంచలనం సృష్టించింది. సంఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మృతురాలు మరియు నిందితుడు కలిసి సాయంత్రం 6 గంటల సమయంలో అక్కడికి వచ్చారని, అనంతరం నిందితుడు ఆమె ఛాతిపై కూర్చొని పిడిగుద్దులతో దాడి చేయడంతో ఆమె మరణించిందని గుర్తించారు. పోలీసుల ప్రత్యేక బృందం నిందితుడిని కోమ్మరాజు కనకరాజు అలియాస్ రాజు గా గుర్తించి, మార్చి 28న శోభనా బస్‌స్టాండ్ వద్ద అరెస్ట్ చేసింది. నిందితుడు తన నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించిన సనత్‌నగర్ పోలీసులు ను బాలానగర్ డీసీపీ అభినందించారు. కాగా, మృతురాలి వివరాలు తెలియకపోవడంతో, ఆమెను గుర్తించేందుకు సహాయపడాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గోర్ బోలి భాషను గుర్తించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఎన్నో ఏండ్లుగా తమ భాషను అధికారికంగా గుర్తించాలని పోరాడుతున్న లంబాడీల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయడంతో లంబాడీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి జాటోతు రాజేష్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యకులు పి. ధారాసింగ్ లు అన్నారు. లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. లంబాడీలు తమ భాష అయిన గోర్ బోలి భాషను అధికారికంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలుపట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపట్టించుకుంటుందని నమ్మకం తమకు మొదటి నుంచి ఉందని అందులో భాగంగానే గోర్ భోలి భాషను రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం చేయడాన్ని యావత్ గిరిజన జాతి హర్శిస్తుందన్నారు. గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, డీ.మంగత్య నాయక్, అజయ్ నాయక్, జి.హుస్సేన్ నాయక్, వి.వెంకన్న నాయక్, తావుర్య నాయక్, అమ్రు నాయక్, పాండు నాయక్, మహేందర్ నాయక్, బి. సైధా నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, మహేశ్ నాయక్, రామ్ సింగ్, కిషన్ సింగ్ తదితరులు ఉన్నారు.



# జమాఇత్ ఇస్లామీ హిందూ.. సారధ్యంలో ముస్లిం అనాధ పిల్లలకు వస్త్రాలు బహూకరణ..




**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో స్థానిక పిఎంసి జిల్లా పరిషత్ బాలురవన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జమా ఇతే ఇస్లామీ హిందూ సంస్థ కోదాడ, అధ్యక్షుడు ఎస్.కె కాజామీయా వారి మిత్రమండలి సారధ్యంలో పాఠశాలలో చదువుతున్న ముస్లిం అనాధ పిల్లలకు వస్త్రాలు- డ్రస్సులు బహుకరించడం జరిగింది. 15 మంది అనాధ ముస్లిం పిల్లలకు 11 వేల రూపాయల విలువచేసే డ్రస్సులను జమాత్ ఇస్లామీ హింద్ ధార్మిక సేవా సంస్థ సభ్యులు బహిరించడం పట్ల కోదా డ మండల శాఖ విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సామాజిక ఆర్థిక విశ్లేషకులు ప్రభుత్వ ఉపాధ్యాయుడు బడుగుల సైదులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ పరికరాలకు రైతుల దరఖాస్తు చేసుకోవాలి :

## ఏవో గుమ్మడి వీరభద్రం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రాయితీ పై వ్యవసాయ పరికరాలను అందించడానికి అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు కోరుతుందని మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ మహిళలు పట్టా పాస్ పుస్తకం తో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఈ కమిటీ కి కన్వీనర్ గా మండల వ్యవసాయాధికారి ఉంటారు మరియు మెంబర్లుగా తహసీల్దారు మరియు ఎంపిడిఓ లు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల చివర్లో ముగిస్తున్నందున ఈ నెల 29వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



# నేతాజీ నగర్ లో ప్రపంచజలదినోత్సవం నీటి పొదుపు అవగాహన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**




గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో వరల్డ్ వాటర్ డే నీటిని వృధా చేయకూడదు అని అవగాహన కలిగించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలమండలి హఫీజు పెట్ డివిజన్ 15 ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ ఇంకుడు గుంతల పై అవగాహన కార్యక్రమాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ జలమండలి ఆధ్వర్యంలో పది రోజులపాటు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు నేతాజీ నగర్ కాలనీ యందు అవగాహన ర్యాలీ మరియు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. వారు పాల్గొని జల సంరక్షణే మన సంరక్షణ ఉపరితల , భూగర్భ జలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది ప్రతి ఒక్కరు కూడా నీటి సంరక్షణ భాగస్వాములు కావాలి నీటి సంరక్షణ అనేది మానవజాతి మనుగడ కోసం వాటర్ బోర్డు దాదాపు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు చేసి గోదావరి కృష్ణ సింగూరు నుండి నగరానికి నీరు సరఫరా చేస్తున్నారు ఎంతో ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని జల మండలి నిర్వహిస్తుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ నీటి వృధా చేయకుండా నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాయుడు, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, మణికంఠ, నరేష్ నాయక్, శంకర్ మార్వాడి, లక్ష్మణ్ నాయక్, వేణు మాధవ్, మహిళా సోదరీమణులు లక్ష్మమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఇందిరా బాయ్, కాలనీ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరులు మరియు కాలనీలోని ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రజాహిత ఎన్జీవో హెడ్ కొండపల్లి జయశంకర్ మాట్లాడుతూ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఐక్యరాజ్యసమితి వారు హిమనీ నదాలు కాపాడండి అనే థీమ్ ని తెలియజేస్తున్నారు పర్యావరణాన్నికాపాడినప్పుడే మంచు దిబ్బలుకాపాడబడతాయి హీమనీనదాలు కరిగిపోయాయి అంటే భూమిపైన నీటి సాంద్రత నీటి యొక్క లభ్యత తక్కువవుతుంది తద్వారా నీటి కరువు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి వాటర్ బోర్డ్ సిబ్బంది మరియు ప్రజాహిత సభ్యులు పవన్ కుమార్, ఆదర్శ్ , క్రాంతి ఎన్జీవో జయశంకర్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనము

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లత తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్‌బి శ్రీ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి శ్రీ కటకం వెంకటరామశర్మ, ఆర్కిటిక్ యెందూరి సురేష్ బాబు లు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ




అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప జేస్తుంటాడు అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటిక్ యెందూరి సురేష్ బాబు సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, జి.వి . రావు, సత్యనారాయణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అండర్పాస్ బ్రిడ్జి కోసం పోరాటాన్ని ఉధృతం కోసం పూర్తి మద్దతు తెలిపిన ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా నాయకులు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న... బైపాస్ రోడ్ లో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి... ప్రజలను ఆదుకోవాలని... సిపిఎం ఆధ్వర్యంలో గత 63 రోజులుగా... రిలే నిరాహార దీక్షలుకు... ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి మామిడాల రమేష్ ఆధ్వర్యంలో లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు లవ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ... అభివృద్ధి పేరుతో రోడ్డు మూసివేసి సుమారు 10,000 మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరైన కాదన్నారు. ఇప్పటికే అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరుతూ అదే సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి కూడా వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం వలన మూడో విడత మొదటి రెండు ఇందిరమ్మ కాలనీలకు ఎస్ రెడ్డి నగర్ మూడో విడత ఇందిరమ్మ కాలనీ... ఎల్లముల సిద్ధంకి చౌదరి పెల్లి పెద్ద రామ చర్ల పోసన్నపేట శ్రీనివాసపురం గుండ్లగూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని... చెప్పిన అధికారులు పట్టించుకోకుండా ఉండడం సరి అయింది కాదన్నారు. శుక్రవారం రోజు నుండి దశలవారీగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో పోరాటాన్ని ఉధృతం చేయడంతో పాటు బైపాస్ రోడ్డు పనుల నిర్మాణం జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఆర్య, సందీప్, రమేష్ , మానిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మసీద్ బండ కుడికుంట చెరువు, గోపీ చెరువు శుభ్రత పనుల ప్రారంభం..

## రవియాదవ్ విజ్ఞప్తి కీ జి.హెచ్.ఎం.సి స్పందన..







**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు మారబోయిన రవి యాదవ్ కృషితో మసీద్ బండ కుడికుంట చెరువు , గోపీ చెరువు శుభ్రతా పనులు ప్రారంభమయ్యాయి. మసీద్ బండ మరియు గోపీ నగర్ ప్రాంతంలో నివసించే వేలాది ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మేము కొన్ని రోజుల క్రితం ఈ చెరువుల వద్ద నిరసన తెలిపాము. తర్వాత జి. హెచ్.ఎం.సి జోనల్ కమిషనర్ మరియు ఇతర అధికారులకు వినతి పత్రం సమర్పించాము అని అధికారులు వెంటనే స్పందించి, మారబోయిన రవి యాదవ్ , బీఆర్ఎస్ నాయకులు మరియు జి హెచ్.ఎం.సి సిబ్బంది తో కలిసి చెరువుల శుభ్రత, గుర్రపు డెక్కా తొలగింపు పనులను ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఎక్స్-వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పనుల పరిశీలన కోసం చెరువులకు వెళ్లి స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మసీదు బండ కుడికుంట చెరువులో బతుకమ్మ, వాకింగ్ ట్రాక్ నిర్మించి మా డిమాండ్లను జీహెచ్ఎంసీ అధికారులు నెరవేరుస్తారని ఆశిస్తున్నాం. గోపి చెరువు ప్రాంతంలో సీసీ కెమెరాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయండి అని విన్నవించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలపై ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదు. ఈ సన్యాసి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాన్ని నాశనం చేస్తోంది. 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పనిసరిగా వస్తుంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏ సమస్య అయినా పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శేరిలింగంపల్లి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ఉంటారు అని వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్. రాములు, డాక్టర్ రవికుమార్, గడ్డం శ్రీనివాస్, కొండగల్ శ్రీనివాస్, స్వామినాథ్, మల్లేష్ ముదిరాజ్, కె. వెంకటాచారి, రామ దేవి, ఆశ మరోజు, స్వరూప, సుజాత, అనిత రట్టి , దివ్య , బియ్య మలేష్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, గంగాధర్ గౌడ్, సత్యనాధ్ గౌడ్, మున్నా , సురేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, విష్ణువర్ధన్ చర్య, మహేష్, సంపత్ యాదవ్, గడ్డ మహేష్, అనిల్ యాదవ్, మహేష్ యాదవ్, యం. సాయి, ప్రవీణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెఱకు అభివృద్ధి మండలి ద్వారా యంత్రీకరణ పరికరాల పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు కెన్ డెవలప్మెంట్ నేలకొండపల్లి వారి ఆధ్వర్యంలో చెఱకు యంత్రీకరణలో భాగంగా ఆధునిక పనిముట్లు జోన్ లోని 10 మంది ఔత్సాహిక రైతులకు బోదెల సెట్లు సిడిసి చైర్మన్ వై సూర్య నారాయణ రెడ్డి అసిస్టెంట్ కేన్ కమిషనర్ ఖమ్మం వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై కోటయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత ఉన్నందున రైతులందరూ యంత్రీకరణ దిశగా అడుగులు వేయవలసిందిగా కోరడమైనది. రైతులు ముందుకు వస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు సిడిసి వారు సబ్సిడీ పై మరిన్ని పనిముట్లు సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలియచేసారు. దూరపు చాళ్లు పద్ధతిలో చెఱుకు నాటి అంతర పంట సాగు చేసిన ఇద్దరు రైతులకు ప్రోత్సహకంగా ఒక్కొక్కరికి రూ. 5000/- చొప్పున చెక్కుల పంపిణి చేసారు కావున రాబోయే రోజుల్లో మరింత మంది ఈ పద్ధతులను అవలంభించి ప్రోత్సహకాలు పొందవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో సిడిసి డైరెక్టర్లు గుడిమల్ల మధు కే కృష్ణరావు పూర్వ సిడిసి అధ్యక్షులు యాస విష్ణువర్ధన్ రెడ్డి నెల్లూరి లీలప్రసాద్ కేన్ హెడ్ కె. అప్పారావు కేన్ సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి...!

## కేజీ కేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి...!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్. వి. ఫంక్షన్ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం మండల సమావేశం మండల అధ్యక్ష కార్యదర్శు లు యాదండ్ల పరంధామ పోతుగంటి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశానికి... ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య లు పాల్గొని అనంతరం బూడిది గోపి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు మాత్రమే ప్రకటించారు. వీటితో గీతా కార్మికుల అభివృద్ధి సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం... రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా... 12 కోట్ల రూపాయలు విడుదల చేయాలి... వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని... ప్రమాదం అని తెలిసినా కల్లుగీత కార్మికులు తమ జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో... కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారని వారు వృత్తి చేస్తున్నారు. ప్రమాదవశాత్తు తాటి చెట్ల పై నుండి పడి తీవ్ర గాయాల పాలైన పర్మినెంట్ డిజెబిలిటి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ... జిల్లాలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియాలు ఒక కోట్ల 55 లక్షలు రూపాయలు మంజూరై సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల అట్టి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా డబ్బులు అందలేదని... దానితో అట్టి కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నారని... వెంటనే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా నిధులను



విడుదల చేసి... కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు. అదేవిధంగా కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి నూతనంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టులను... జిల్లాలోని 11వేల మంది సభ్యత్వం కలిగి ఉన్నారు... 680 మందికి ఇచ్చారు... మిగతా కల్లుగీత కార్మికులకు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రిషియా నిధుల మంజూరులో జాప్యం చేస్తే... వచ్చేనెల 20 వ తారీకున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎక్స్ గ్రేషియా బాధితులతో నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు.. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య , బైరగోని వెంకటయ్య,, మనమైన వెంకటేష్ గౌడ్, కేజీ కేఎస్ మండల నాయకులు బైరగోని బలరాములు, సిద్ధులు, అంజయ్య, సత్తయ్య, యాదండ్ల శ్రీనివాస్, దూడల ప్రశాంత్, బత్తిని రాజు, బెజ్జం రమేష్, తాళ్లపల్లి ఆంజనేయులు, బుసిగంపల చంద్రయ్య, ముసిని వెంకటేష్, మహేష్, కోల రాములు, శ్రీరాములు, ఉప్పలయ్య, కుమార్, ఎలికట్ట చంద్రయ్య, కోళ్ల రమేష్, నర్మట కనుకయ్య, రాజ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గణిత ఫోరం డైరీ ఆవిష్కరించిన డిఈఓ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి డి వాసంతి టీఎంఎఫ్ 2025 డైరీ ని ఆవిష్కరించారు. డైరీలో గణిత శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు, గణిత గుర్తులు, యూనిట్ కన్వర్షన్స్, ప్రాథమిక సూత్రాలు, ఫ్లో చార్ట్స్, లేబరేటరీ మాన్యువల్ అంశములను పొందుపరచడం గణిత శాస్త్ర ఉపాధ్యాయునికి ఎంతో ఉపయోగపడుతుందని డిఇఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి,బద్దం సుదర్శన్ రెడ్డి, రఘు చందర్, తౌటం భాస్కర్, మహేష్, కోశాధికారి పుల్లూరు మల్లికార్జున్, కంది శ్రీనివాసరెడ్డి కందగట్ల సురేష్ కోటయ్య రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లుకు వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన ర్యాలీ



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాది,ముఫ్తీ అతార్ మౌలానా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అన్ని మసీదుల్లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు చేతులకు నల్ల రిబ్బన్ పట్టిలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారి పై వందలాది మంది ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నయీమ్ భాయ్, మహిమూద్, మజాహార్, మహమ్మద్ సాబ్, మునీర్, మాజీ వార్డు కౌన్సిలర్ షమ్మీ అలీ బాయ్, అబ్బు, ఆసిఫ్, అల్తాఫ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన నార్కోటిక్ బ్యూరో ఎస్పీ రూపేష్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం పోలీస్ సూపరింటెండెంట్, రూపేష్ నార్కోటిక్స్ బ్యూరో నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, వరంగల్ ను బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది వివరాలు తెలుసుకోవడంతో పాటు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వాడకాన్ని పూర్తిగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ క్రమంలో నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశం లో కే.సైదులు, డీ ,ఎస్పీ బి.రవిందర్, పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం....







## క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.........

**కోదాడ అక్షిత ప్రతినిధి**

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ పేదల కొరకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో కోదాడలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పరీక్షల గురించి అక్కడ ఉన్న డాక్టర్లను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. కాగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డిఎంహెచ్వో కోటా చలం తెలిపారు. ఈ కార్యక్రమంలోపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సూపర్డెంట్ దశరథ, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జూన్ రెండులోగా ఉద్యమకారులను గుర్తించకుంటే మరో పోరాటం

## టి యు జెఎసి

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను జూన్ రెండులోగా గుర్తించకుంటే తిరుగుబాటు తప్పదని మరో పోరాటం చేయడానికి టీ యు.జేఏసీ సిద్ధంగా ఉందని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన గురువారం టి యు జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అదే విధంగా ఉద్యమకారులను కూడా గుర్తించి ఆదుకోవాలని ఉద్యమకారులు లేనిదే త్యాగాలు లేనిదే బలిదానాలు లేనిదే రాష్ట్రం రాలేదని గుర్తించుకోవాలన్నారు ఏప్రిల్ 20.21 తేదీలలో హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద టీయూజేఏసీ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన ఉద్యమకారులకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య గంగదారి సత్తయ్య మంటి లింగయ్య గంధ మల్ల గోపాలు తదితరులు పాల్గొన్నారు.

